కథ

# డామిట్ కథ అడ్డం తిరిగింది

## పాలకోడేటి కృష్ణమూర్తి

ఆ రోజు ఆఫీసు నుంచి కొంచెం పెందలాడే ఇంటికొచ్చాను. అప్పటికే నా సుపుత్రుడు బంటీ కాలేజీ నుంచి వచ్చి క్రికెట్ ఆడడానికి బయలుదేరుతున్నాడు. అద్దంలో చూసుకుంటూ క్రాపు సరిచేసుకొని ఈల వేస్తూ క్రికెట్ బ్యాట్ ఊపుకుంటూ బయలుదేరిన బంటీ నన్ను చూసి కూడా చూడనట్లే నిర్లక్ష్యంగా తలెగరేసి బయటికెళ్లాడు. ఇంతలోనే లోపలి నుంచి నా శ్రీమతి వచ్చింది. నా వంక చూసి ''అదేంటి అక్కడే నిలబడిపోయారేం. లోపలకి రండి కాఫీ ఇస్తాను'' అంది.



''కాఫీ సంగతి సరే. వాడి సంగతి చూస్తున్నావా? ఒక చదువు చట్టుబండలు లేవు. ఒక్క రోజు కూడా పుస్తకం పుచ్చుకోడు. ఎప్పుడూ స్నేహితులు, షికార్లు, ఆటలు. పైపెచ్చు ఈ క్రికెట్ పిచ్చి ఒకటి. అస్తమానం ఆ క్రికెట్ గొడవ తప్ప మరో మాట లేదు'' అన్నాను విసుగ్గా.

''సరే లెండి. ఎప్పుడూ వుండే గొడవేగా ఇది. గడ్డివాము దగ్గర కుక్క తను తినదు మరొకళ్లని తిన నియ్యదు అన్న సామెత చందంగా వుంది మీ ధోరణి. మీకు క్రికెట్ రాదు. ఆడరు. వాడు ఆడుతుంటే చూసి సంతోషించలేరు'' అంటూ తాను మామూలుగా చదివే దండకమే చదివింది శ్రీమతి.

''ఏంటా పోలిక? నేను గడ్డివాము దగ్గర కుక్కనా?''

''కాక! క్రికెట్ సంగతి మీకేం తెలుసు? ఈ రోజుల్లో క్రికెట్ ఆటగాళ్లకు సినిమా తారలకున్నంత గ్లామర్ వుంది. రేపు మనవాడు మంచి క్రికెట్ ప్లేయర్ అయితే పేరుకి పేరు, డబ్బుకి డబ్బు. ఏ వస్తువుకు సంబంధించిందైనా అన్ని అడ్వర్‌టైజ్‌మెంట్లకు క్రికెట్ ఆటగాళ్లే కదా బ్రాండ్ అంబాసిడర్‌లుగా పనిచేస్తున్నది. సచిన్ టెండూల్కర్‌నే చూడండి...''

''ఎవరినీ చూడనక్కర్లేదు'' అంటూ మా శ్రీమతి వాగ్ధోరణికి అడ్డుపడ్డాను.

''మనవాడిని ఆ క్రికెట్ రంధి మాని కాస్త చదువు మీద శ్రద్ధ పెట్టమను చాలు'' అన్నాను.

''చదువుకుంటాడు లెండి. చదువు సంగతి ఎలా వున్నా రేపు మన బంటీ మంచి క్రికెట్ ఆటగాడై ఏ వస్తువుకన్నా బ్రాండ్ అంబాసిడర్ అయితే లక్షలు గడిస్తాడు ఏమనుకున్నారో. మీలా ఎదుగుబొదుగూ లేని ఉద్యోగంతో సరిపెట్టుకునే ఖర్మ వాడికుండదు'' అంది శ్రీమతి.

''దీనినే అవధాన ప్రక్రియలో అప్రస్తుత ప్రసంగమంటారు. బంటీ చదువు గురించి, వాడి క్రికెట్ పిచ్చి గురించి నేను మాట్లాడుతుంటే మధ్యలో నా ఉద్యోగం సంగతి తీసుకొస్తావెందుకు?'' అన్నాను కోపంగా.

''ఎందుకంటే మీ వల్ల, మీ గొర్రెతోక బెత్తెడు ఉద్యోగం వల్ల అవస్థపడుతున్నది నేను కాబట్టి'' అంది శ్రీమతి అంతకంటే కోపంగా.

''ఏంటి? నువ్వు పడుతున్న అవస్థలు?''

''ఎన్నని చెప్పను? మీ జీతం వెచ్చాలకే సరిపోదు. ఇక సరదాలు చట్టుబండలూ ఎక్కడ? ఓ సినిమా లేదు. షాపింగని లేదు. ఇల్లో నారాయణా అంటూ ఇరవై నాలుగ్గంటలూ ఇంట్లో కూర్చోవడమేగా సంబడం'' అంటూ దండకం మొదలుపెట్టింది శ్రీమతి.

ఈలోపున క్రికెట్ బాల్ మరచినట్లున్నాడు మావాడు తిరిగొచ్చాడు. మా సంభాషణ విన్నట్లున్నాడు. మధ్యలో కలగజేసుకుంటూ–

''నాకు క్రికెట్ పిచ్చి అని డాడీ అంటున్నారు కానీ...డాడీ కూడా చిన్నప్పుడు క్రికెట్ ఆడినవారే. కాకపోతే క్రికెట్ ఆడ్డం వల్ల డాడీకి కండబలం పెరిగింది కానీ బుద్ధిబలం పెరగలేదు'' అన్నాడు.

''అలాగా..నాయనా మళ్లీ ఎందుకొచ్చావు?'' అన్నాను.

''క్రికెట్ బాల్ కోసం. అన్నట్లు డాడీ నాకు కొంచెం డబ్బు కావాలి'' అన్నాడు బంటీ.

''ఎందుకు?''

''క్రికెట్ బ్యాట్ కొనుక్కోవాలి.''

''వారం క్రితమే రెండు బ్యాట్లు కొనిచ్చాను. మళ్లీ ఇప్పుడు కావాలంటున్నావు. నీ సంగతి నాకేం అర్థం కావడం లేదు'' అన్నాను చిరాగ్గా.

''డాడీ మీకు బ్యాట్లు కొనడం రాదు. మీరు కొన్నవన్నీ చవక రకమేమో. నేను కొట్టే షాట్లకి అన్నీ విరిగిపోతున్నాయి. ఇక నుంచి మీరు కొనక్కర్లేదు. నేనే కొనుక్కుంటాను. నాకు డబ్బులివ్వండి. నేను క్వాలిటీ వున్న బ్యాట్లు కొని తెచ్చుకుంటాను'' అన్నాడు బంటీ.

''నా జీతమెంతో తెలుసా? నేనేమైనా రూపాయి నోట్లని ప్రింట్ చేస్తున్నాననుకున్నావా? వారానికో బ్యాట్ కొంటానికి. అయినా ఎప్పుడూ క్రికెట్టేనా చదువుకునేదేమైనా వుందా చెప్పు'' అన్నాను.

''డాడీ, ఎప్పుడూ ఎలా చదువుకోవాలో మీకన్నా నాకు బాగా తెలుసు. నా చదువు విషయం పట్టించుకోకండి''అన్నాడు బంటీ.

''బంటీ నేనెందుకు చెబుతున్నానో అర్థం చేసుకో. క్రికెట్ పిచ్చి వదులుకో. బాగా చదువుకుని పైకొచ్చే ప్రయత్నం చెయ్యి. అంతేగాని క్రికెట్టు గ్రికెట్టూ అంటూ రెంటికి చెడ్డ రేవడిలా తయారవకు'' అన్నాను.

వెంటనే శ్రీమతి కలుగజేసుకుంటూ–

''మీకసలు వాడంటే గిట్టడం లేదు. ఎప్పుడు చూసినా వాడిని ఆడిపోసుకోవడం తప్ప మీకు వేరే పని లేదు. వాడిని రెచ్చగొట్టి మీరెందుకు ఆరోగ్యం పాడు చేసుకుంటారు? వాడి సంగతి వాడికి తెలుసు'' అంటూ నావైపు గుర్రుగా చూస్తూ సణగడం మొదలుపెట్టింది.

''ఈ డాడీతో ఎప్పుడూ గొడవలే. మా ఫ్రెండ్స్ అందరూ ప్లేగ్రౌండ్‌కి కొత్త కొత్త బైక్‌ల మీద వస్తున్నారు. నా స్కూటర్ డొక్కయిపోయింది. డాడీని హీరోపుక్ కొనమన్నాను. అది కొనడం ఇష్టం లేక ప్రతీ చిన్న విషయానికీ డాడీ నా మీద అరుస్తున్నారు'' నా మీద ఫిర్యాదు చేస్తున్నట్లుగా అన్నాడు బంటీ.

అందుకు శ్రీమతి నావైపు కోపంగా చూస్తూ–

''వాడేమీ తప్పుడు పనులు చేయడం లేదు



## నేనే కాదు మా అమ్మ కూడా

# అసిన్ అభిమానే

అసిన్, శ్రియ ఒకరికొకరు పోటీ అని అంతా అనుకుంటుంటే కాదంటోంది శ్రియ. అసిన్‌కి తను పోటీ కాలేనంటూ ఆమె ఎక్కడ! నేనెక్కడ అంటోంది. నటనలో అసిన్‌ని తనెన్నడూ మించలేనంటూ నేనే కాదు,మా అమ్మ కూడా అసిన్ అభిమాని అంటోంది శ్రియ. గజిని సినిమాని శ్రియ వాళ్ళమ్మ గారు చాలా సార్లు చూశారట! ఆ సినిమాలో అసిన్ నటన ఆమెని అంతలా ఆకట్టుకుందట. అసిన్ నటన అంత బాగున్న కారణంగానే హిందీ గజనిలో కూడా ఆమెకే అవకాశం దక్కేలా చేసిందంటోంది శ్రియ. అంతే కాదు, నేను, అసిన్ మంచి ఫ్రెండ్స్ కూడా. ఈ సంగతి చాలా మందికి తెలీదంటోంది. ఇదంతా శ్రియ ఎందుకు చెబుతోందంటే హిందీ గజనిలో ముందు శ్రియనే హీరోయిన్‌గా అనుకున్నారు. తర్వాత ఏమయిందో ఏమో అసిన్‌ని హీరోయిన్‌గా బుక్ చేశారు. ఈ సంగతి పదిమందికీ తెలిస్తే రకరకాలుగా అనుకుంటారని అటు నుంచి నరుక్కొస్తోంది శ్రియ.

కదా. క్రికెట్ ఎక్కువగా ఆడుతున్నాడు. తప్పేంటి? చదువులో అత్తెసరు మార్కులతోనైనా సంవత్సరం వృథా కాకుండా పాసవుతూ వస్తున్నాడు. క్రికెట్ స్టార్ అయ్యే యోగం వుందేమో. వాడి అదృష్టం ఎలా వుందో. వాడి ఆసక్తిని మనం ఎందుకు కాదనాలి? రేపొద్దున్న వాడు సచిన్ టెండూల్కర్ అంతటి వాడయితే సంతోషించేది మనమే కదా'' అంటూ శ్రీమతి ఇంకా ఏదో మాట్లాడబోతుండగా బంటి మధ్యలో తుంచేస్తూ-

''అయినా మమ్మీ నువ్వు క్రికెట్ ఆడని, కనీసం టీవీలోనైనా క్రికెట్ మ్యాచ్ చూడ్డం చేతకాని డాడీని ఎలా పెళ్లి చేసుకున్నావు?'' అంటూ నవ్వుతూనే బయటకి వెళ్లిపోయాడు. నా శ్రీమతి కూడా నవ్వడం మొదలుపెట్టింది. వాళ్ల నవ్వులకి నాకు కోపం వచ్చినంత పనయ్యింది.

''లలితా... నువ్వే అతి గారాబం చేసి వాడిని పాడుచేశావు'' అన్నాను.

''నేనేం చేశాను? మధ్యలో, నన్ను ఆడిపోసు కుంటారెందుకు? వాడికి క్రికెట్ అంటే ఇష్టం. ఆడు కోనివ్వమన్నాను. అంతేగా..''

''నేను మటుకు కాదన్నానా? కాకపోతే ఏం చేసినా, ఏం మాట్లాడినా వాడి హద్దులో వాడిని వుండమను. వాడికి మంచి నడవడిక అలవర్చు'' అన్నాను.

''వాడేమన్నా చిన్నపిల్లడా? నడవడిక అలవ ర్చడానికి. పద్దెనిమిదేళ్లు నిండుతున్నాయి. అయినా వాడి నడవడిక వల్ల ఇప్పుడు మీకొచ్చిన ఇబ్బందే ముంది?'' అంది శ్రీమతి.

''అదేంటి? చూస్తూ కూడా అలా మాట్లాడ తావు? పరీక్షల రోజుల్లో కూడా శ్రద్ధగా చదవడు. పగలూ రాత్రి పిజ్జాలు, బర్గర్‌లు, పెప్సీ కోలాలు తిని తాగుతూ టీవీలో యాంకర్‌లని గమనిస్తూ ఏదో పెద్ద యాంకర్‌లా తయారవ్వడం లేదా బ్యాటుచ్చుకొని క్రికెట్ ఆడటానికి పరిగెత్తడం... సమయం దొరికితేచాలు స్నేహితులతో చెట్టాపట్టా లేసుకొని రోడ్ల మీద తిరుగుతూ టైం వేస్ట్ చేస్తాడు. వాడిని నువ్వు కంట్రోల్‌లో పెట్టకపోతే వాడు మనకి దక్కేలా లేడు'' అన్నాను.

ఇంతలో వంటింట్లో పాలు పొంగినట్టున్నాయి. కాటు వాసన వస్తుండడంతో నాకు చిరాకేసి-

''ఏంటి? ఆ కాటు వాసన వంటింట్లో ఏం తగ లెట్టావో చూడు'' శ్రీమతి వైపు చూస్తూ అరిచినట్లు అన్నాను.

''మన ఇంట్లో కాటు వాసనలు కాక సెంటు వాసనలెలా వస్తాయి. ఆ గోలేంటో చూసొస్తాను లెండి రోజూ ఇదో భాగవతమైపోయింది మన ఇంట్లో'' మూతి మూడు వంకర్లు తిప్పి వంటింటిలోకి వెళ్లింది.

ఓ రోజు..అసలు బంటీ మారతాడో మారడో అని సందేహపడుతూ మా శ్రీమతిని కూర్చోబెట్టి విషయాన్ని వివరంగా చెప్పి-

''చూడు లలితా... ఇప్పుడు వాడిది ఎటూ కాని వయస్సు. మంచీ చెడూ తెలియదు. కాస్త నువ్వయినా వాడికి అన్ని విషయాలు బోధించి బాగా చదువుకునేట్లు చూడు. ఈ క్రికెట్ పిచ్చి తగ్గించు. లేకపోతే అటు చదువూ రాక ఇటు వేరే విషయాల్లో రాణించక రెంటికీ చెడిన రేవడి అవు తాడు. మనం మధ్య తరగతి వాళ్లం. ఆ సంగతి గుర్తుంచుకో. వాడి భవిష్యత్తును కూడా దృష్టిలో వుంచుకొని వాడికి బోధించు''అన్నాను.

''అలాగే లెండి''అంది శ్రీమతి మొహం చిట్లించుకుంటూ.

మరుసటి రోజు నుంచి బంటిని కూర్చోబెట్టుకొని ఏదో చెప్పడం మొదలుపెట్టింది. ఆవిడ చెప్పేదాని కంటే వాడు చెప్పడమే ఎక్కువగా వుండడం, ఆవిడ వాడి మాటల్ని కూడా ఆసక్తిగా వింటూ వుండడం గమనించాను. నేను చెప్పినట్లే వాడికి చదువు మీద శ్రద్ధ చూపించమని బోధ చేస్తోంది కాబోలు వాడు వింటున్నాడు కాబోలు అనుకుని సంతోషించాను. ఆ తర్వాత వాడు టీవీలో క్రికెట్ చూస్తుంటే నా శ్రీమతి కూడా వాడి పక్కన కూర్చొని ఏదో బోధ చేయడం వాడు చెప్పేది శ్రద్ధగా వినడం మొదలుపెట్టింది. అదంతా క్రికెట్ ధ్యాస నుంచి వాడి మనస్సును మళ్లించే ప్రయత్నం చేస్తోందనుకున్నాను. బాగా చదువుకోమని వాడికి బోధిస్తోందనుకుని సంతోషించాను. కానీ అసలు సంగతి వేరు. కొద్దిరోజులు గడిచేసరికి వాడి క్రికెట్ ధ్యాస తగ్గడమేమో కాని నా శ్రీమతికి క్రికెట్ పిచ్చి ఎక్కువయింది. వేళాపాళా లేకుండా టీవీలో క్రికెట్ మ్యాచ్‌లు చూడడం, మధ్య మధ్యలో అరవడం చప్పట్లు కొట్టడం మొదలుపెట్టింది. ఇప్పుడు తల్లీ కొడుకులిద్దరూ క్రికెట్ గురించే మాట్లాడుకుంటు న్నారు. రాత్రి పదకొండు గంటలయినా టీవీలో వచ్చే క్రికెట్ మ్యాచ్‌లను ఉగ్గబట్టుకొని చూడడం తప్పిస్తే టీవీ ఆపుచేసే ప్రసక్తే లేదు. పైపెచ్చు గుడ్ షాట్, వెరీ వెల్ గ్రాండ్ సిక్సర్ అంటూ మా బంటీతో పాటు శ్రీమతి అరవడం మొదలు పెట్టింది.

ఇక నేనేం చేస్తాను? నేనొకటి అనుకుంటే వేరొ కటి అయ్యింది. డామిట్ కథ అడ్డం తిరిగింది అని పళ్లు కొరుక్కోవడం తప్ప.

ఆ పనే చేస్తున్నాను ఇప్పుడు నేను.

★

# పోస్ట్‌మాన్లూ! జరభద్రం



తమకు అందాల్సిన సేవల్లో ఆలస్యం జరిగితే ఎలాంటి అనర్థాలు జరు గుతాయో విదేశాల్లో జరిగిన ఒక సంఘటన మంచి ఉదాహరణ. ఈ మధ్య చికాగోలో ఓ పోస్ట్‌మెన్ ఉత్తరాల బట్వాడా కోసం ఓ ఇంటికెళ్లాడు. ఉత్తరం డెలివరీలో ఆలస్యాన్ని భరించలేని ఆ యజమాని పోస్ట్‌మాన్‌ని తొడమీద కాల్చిపారేశాడు. చావు తప్పి కన్నులొట్టబోయిన పోస్టుమాన్ లబోదిబోమన్నాడు. ఆ తర్వాత అతన్ని ఆస్పత్రిలో జాయిన్ చేశారట. ఇంతకీ ఉత్తరాల బట్వాడా ఆలస్యానికి కారణం అంతకు ముందు రోజు సెలవు రోజు కావడమే. సాధారణంగా చికాగోలో రోజూ సాయంత్రం ఐదు గంటల తర్వాత ఉత్తరాల డెలివరీ జరగదు. అయితే ముందు రోజు సెలవు వల్ల ఆరోజు ఉత్తరాల్ని అందజేయడంలో ఆలస్యం జరిగింది. పోలీసు అధికారులేమో ఆ తుపాకీని ఎవరు పేల్చారో, ఎందుకు పేల్చారో ఎవర్నడిగినా చెప్పట్లేందంటున్నారు. దర్యాప్తు సాగుతోంది.